RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 26 గురువారం సంపుటి : 27 సంచిక : 235


2లో

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజనిని కలిసిన ఎమ్మెల్యే అన్నా

# హత్యకేసులో ఏడు మంది కి జైలు శిక్ష

### - పోలీసులను అభినందించిన ఎస్పీ గార్గ్



అగ్ని న్యూస్, ఒంగోలు: 2012లో ఉమ్మడి ప్రకాశం జిల్లా, కందుకూరులో జరిగిన ఒక హత్య కేసులో ఏడు మంది నిందితులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. కందుకూరు కు చెందిన ఒక యువతి,ఒక యువకుడు కులాంతర వివాహం చేసుకోవడం.., అవమానంగా భావించిన యువతి తండ్రి , తమ్ముడు, ఉదయ్ సాగర్ (24 సం) అనే యువకుని పై, వారి వివాహమునకు సపోర్ట్ చేసిన అతని అన్న స్వామి (30సం మృతుడు) పై కక్ష పెట్టుకుని 2012 జూన్ 23న ఒక పథకం ప్రకారం హత్య చేశారు. ఏడుగురు ముద్దాయిలు స్వామిని బలవంతంగా ఆటోలో కిడ్నాప్ చేసి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసి మృతదేహంను పొన్నలూరు సమీపంలో పొలాల్లో పూడ్చి వేశారు. సాక్ష్యాలను తారుమారు చేసిన ఘటనలో పొన్నలూరు పియస్ లో పలు సెక్షన్ల క్రింద ఎస్సై శ్రీహరి కేసు నమోదు చేయగా అప్పటి కందుకూరు సీఐ పి.కరుణాకర్, పి.అక్కేశ్వరావు అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, ముద్దాయిలను అరెస్ట్ చేసి,రిమాండుకు పంపించి 2లో

# రహదారి భద్రత పై అధికారుల తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



అగ్ని న్యూస్, ఒంగోలు: రహదారి భద్రత అంశం పై సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రహదారి భద్రత చర్యలు తీసుకోవడం లో ఎటువంటి తాత్సారం చేయవద్దని, అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.గత నెలలో జరిగిన రహదారి భద్రతా కమిటీ సమావేశములో చేసిన సూచనలను వాటి మీద తీసుకున్న పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశమునకు ఉపరవాణా కమిషనర్ 2లో

# పొలాల్లో పెద్దపులి సంచారం

## - హడలిపోతున్న జనం



అగ్ని న్యూస్, కంభం: అర్ధవీడు మండలం బొల్లుపల్లి గ్రామంలో రాత్రి వేళలో పెద్దపులి వ్యవసాయ పొలాలలో సంచరిస్తున్నట్లు తెలుస్తుంది. పులి పాద ముద్రలను రైతులు గుర్తించారు.రాత్రి వేళలో పొలాలకు వెళ్లాలంటే రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే ఫారెస్ట్ అధికారులు స్పందించి పులి నుండి కాపాడాలని వారు కోరుతున్నారు. కాగా అటవీశాఖ అధికారులు పులి పాదముద్రలను సేకరించారు. రాత్రి వేళల్లో ఎవరు బయటకు వెళ్ళవద్దని సూచించారు.

# జగనన్న సురక్షతో పేద ప్రజలకు ఆరోగ్య రక్ష

### - ఎంపీడీవో తోట చందన



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మండలం పెద్ద నాగులవరం గ్రామం లో జగనన్న సురక్షా శిబిరం బుధవారం నిర్వహించారు. సభకు ఎంపీడీఓ తోట చందన అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2లో

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజనిని కలిసిన ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,గిద్దలూరు: చిలకలూరిపేట లోని పురుషోత్తపట్నం నందు మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనిని గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై మంత్రి తో మాట్లాడారు.అనంతరం ఎమ్మెల్యే అన్నాను మంత్రి దంపతులు శాలువాతో సన్మానించారు.

## హత్యకేసులో ఏడు మంది కి జైలు శిక్ష

కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు.అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమేష్ బాబు ద్వారా ముద్దాయిలు కోర్ట్ ముందు ప్రవేశపెట్టి సమయానుసారం సాక్షులను కోర్ట్ లో హాజరుపరుస్తూ ఎస్పీ మార్గదర్శకత్వంలో గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్ష్యాధారాలతో 7 ముద్దాయిలపై నేరనిరూపణ చెయ్యడంతో బుధవారం ఒంగోలులోని 8వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన రాజా హత్య నేరం కింద ఇద్దరు ముద్దాయిలకు జీవితఖైదు, 1000 రూపాయలు జరిమానా, కిడ్నాప్ నేరం కింద 7గురుకి 10 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయలు జరిమానా, సాక్షాలను తారుమారు చేసిన నేరం కింద ముగ్గురుకి ఏడుసంవత్సరాలు జైలు శిక్ష మరియు 1000 జరిమానా విధించారు. ఈ శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని తీర్పు నివ్వడం జరిగింది. పై కేసుల సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్ధవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితులకు శిక్ష పడటంలో క్రియాశీలకంగా పనిచేసిన అప్పటి కందుకూరు సిఐలు పి.కరుణాకర్, పి.అక్కేశ్వరావు, ప్రస్తుతం కొండేపి సీఐ పాండురంగా రావు, పొన్నలూరు ఎస్సై రాజారావు, అప్పటి ఎస్సై శ్రీహరి, అడిషనల్ పిపి రమేష్ బాబు కోర్ట్ లైజన్ ఏఎస్సై సత్య శ్రీనివాస్,పొన్నలూరు కోర్ట్ ఏఎస్సై యస్. బాలకృష్ణ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ రమణయ్యలను ఎస్పీ మలిక గార్గ్ ప్రత్యేకంగా అభినందించారు.

### రహదారి భద్రత పై అధికారుల తో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

ఆర్. సుశీల, ట్రాఫిక్ డిఎస్పీ ,మునిసిపల్ కమీషనర్, ఆర్ అండ్ బీ అధికారులు, డిఎంహెచ్ఓ , జీజీహెచ్ అధికారులు, నేషనల్ హైవేస్, ఆర్టీసీ అధికారులు, 108 అధికారులు మోటార్ వాహన తనిఖీ అధికారులు హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేసినారు. అందులో భాగంగా చీమకుర్తి క్వారీల నుండి గ్రానైట్ ఓవర్ లోడ్ తో వెళుతున్న వాహనములను గుర్తించి ఓవర్లోడ్ వేయకుండా కట్టడి చేయవలెనని సూచించారు.కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులకు(ప్రైవేట్ ట్రావెల్స్) ప్రస్తుతము వున్న అద్దంకి బస్టాండ్ ను టిబి రోడ్ వెనుక వైపు రోడ్ పాయింట్ ఒంగోలు నందు తాత్కాలికంగా పాసింజర్లనుఎక్కించుకొనుటకు, దించుకొనుటకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.చీమకుర్తి నుండి ఒంగోలు వొచ్చు భారీ వాహనములను కర్నూల్ రోడ్ జంక్షన్ నుండి గుంటూరు రోడు వైపునుండి కిమ్స్ హాస్పిటల్ జంక్షన్ ఒంగోలు మీదుగా నేషనల్ హైవే వైపువెళ్ళు విధముగ అనుమతిని మంజూరు చేశారు.నగరంలో తిరుగుతున్న ఆటోరిక్షాలకు సంబంధించి ఆటోయూనియన్ వారితో ఒక సమావేశము ఏర్పాటు చేసి ప్రయాణికులను ఎక్కించుకొను పాయింట్స్ ను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. పర్యావరణ ప్రయోజనార్ధం జిల్లాలో డిజిల్ ఆటోలను నిషేదించే దిశగా గ్రీన్ ఆటోరిక్షాలను జిల్లాలో తిరగు విధముగ ప్రణాళికలను సాధ్య పాద్యములను పరిశీలించవలసినదిగా ఆదేశించినారు. జిల్లాలో గల ద్విచక్ర వాహనముల సంఖ్యను గణన చేసి హెల్మెట్ లేకుండ నడుపు వాహనముల యజమానులకు అవగాహనా కలిగించి వారు హెల్మెట్ ధరించి వాహనమును నడుపు విధముగ అవగాహన కార్యక్రమును చేపట్టమని ఆదేశించినారు.జిల్లాలోగల కాలేజీ యాజమాన్యం వారి విద్యార్థులు ఖచ్చితముగా హెల్మెట్ ధరించి వాహనమును నడిపే విధముగ తగు చర్యలు తీసుకోమని ఆదేశించినారు.రోడ్ భద్రతా నియమాలను ఉల్లంగించిన వారిపై తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## జగనన్న సురక్షతో పేద ప్రజలకు ఆరోగ్య రక్ష

ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు వీలుగా సురక్ష కార్యక్రమం చేపట్టారు అని అన్నారు. ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. రోగులను పర్యవేక్షించేందుకు స్పెషలిస్ట్ డాక్టర్ లు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు.సమావేశంలో ఈవోపీఆర్డి రామ్మోహన్ రెడ్డి, పీహెచ్సీ వైద్యులు హిమబిందు, సిహెచ్ జయ భారతి, రాహుల్ రెడ్డి,కిషోర్ కుమార్, వైద్య సిబ్బంది, సర్పంచ్ వీరబాబు , రమణయ్య, వైసీపీ నాయకులు కొండలు ,బుల్లి, పంచాయతీకార్యదర్శి షేక్ హబీబ్, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు కన్వీనర్లు, పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు కాపాడాలంటూ రాస్తారోకో






అగ్ని న్యూస్, మార్కాపురం: అధికారుల నిర్లక్ష్యం వలన మార్కాపురం పట్టణంలోని మూడవ వార్డు డ్రైవర్స్ కాలనీవాసులు అగచాట్లు పడుతున్నారు. మార్కాపురం - ఒంగోలు ప్రధాన రహదారిపై డ్రైవర్స్కాలనీ వద్ద రహదారి గుంతల మయం అయి, వాహనాలు వెళ్ళినప్పుడు దుమ్ము ధూళి రేగుతుంది. దీనితో స్థానికులు రోగాల భారిన పడుతున్నారు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినా ప్రయోజనం లేకపోయిందని ఆరోపిస్తూ బుధవారం రాస్తారోకో నిర్వహించారు. నిత్యం వందల వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించేఈ రహదారిలో గుంతలు పడి రోడ్డుపై ప్రమాదాలు జరుగుతుంటే బాగు చేయకుండా తువ్వమట్టి పోసి చేతులు దులుపుకొన్నారని, దీంతో వాహనాల రాకపోకల వలన దుమ్ము ధూళితో సమీపంగా నివసించే డ్రైవర్స్ కాలనీ వాసులు ఊపిరాడక చస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పౌష్టికాహార స్టాల్స్ పరిశీలించిన చైర్మన్ చిర్లంచర్ల




అగ్ని న్యూస్,మార్కాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్టణంలోని జడ్పీ బాలిక ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు.సురక్ష కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహార స్టాల్స్ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్,డి ఈ సుభాని,శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ ,కౌన్సిలర్ చాటకొండ చంద్ర, వైకాపా పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఐసీడీఎస్ సీడీపిఓ సుశీల ఆధ్వర్యంలో సూపర్వైజర్ లు, అంగన్వాడీ కార్యకర్తలు కార్యక్రమం నిర్వహించారు.



## ట్రాఫిక్ వలయంలో గిద్దలూరు పట్టణం

అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో రోజురోజుకీ ట్రాఫిక్ సమస్య తీవ్రమౌతుంది. ఇష్టారాజ్యంగా కొంతమంది వ్యాపారస్తులు తమ సామాన్ల నిమిత్తం అన్లోడ్ చేసుకోవడానికి లోడ్ చేసుకోవడానికి రోడ్లపైనే భారీ వాహనాలు నిలుపుతున్నారు.కొమరోలు బస్టాండు, రాచర్ల గేటు సెంటర్ , కృష్ణ థియేటర్ వద్ద,చిన్న మార్కెట్, గణేష్ నగర్ , అమ్మవారి శాల రోడ్డు ప్రాంతాలలో అర్ టి సి బస్సులు,ఆటోలు, తోపుడు బండ్లుకూడా ఇష్టారాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై నిలుపుతున్నారు ప్రధానంగా కుమ్మరం కట్ట సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకూ ఒన్ వే మార్గం, కొంతమంది వ్యాపారస్తులు కురగాయల మార్కెట్ దగ్గర ఇష్టారాజ్యంగా రోడ్లపైనే వ్యాపారాలు నిర్వహిస్తున్న సమయములో ఇరుకైన రోడ్డులో రెండు వైపులా వాహనాలు రావడం వలన ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది..ప్రధాన జాతీయ రహదారైనా కుమ్మర కట్ట సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఇష్టారాజ్యంగా రోడ్డుపై వాహనాలు ఆటోలునిలపడం వల్ల కూడా ట్రాఫిక్ సమస్యలు పడుతుంది.దీని వలన రాచర్ల గేటు వద్ద గేటు వేసిన సమయంలో ఈ ట్రాఫిక్ సవస్య వల్ల కిలోమీటర్ల మేర వాహనాలు రోడ్లపై నిలుస్తున్నాయి.ఇప్పటికైన అధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేకు

### పాఠశాలలు సిద్ధంగా ఉండాలి - ఎంఈఓ





అగ్ని న్యూస్, కంభం: నవంబర్ 3న నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సాధన సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎంఈఓ బి.మాల్యాద్రి పేర్కొన్నారు.బుధవారం స్ధానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే కొరకు పాఠశాలల్లో కేటాయించిన ఆయా తరగతుల విద్యార్థులు100శాతం హాజరయ్యేలా చూడాలని,నేటి నుండి మాదిరి ప్రశ్న పత్రాలను సాధన చేయించాలనితెలిపారు.పరీక్షకు సంభందించిన విధి విధానాలను వివరించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్లు బి.వి.రామకృష్ణ, ఎం.శామ్యూల్,మండలంలో కేటాయించిన అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవనోపాదుల కల్పనపై అవగాహన సదస్సు






అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్ర తర్లుపాడు లోని వెలుగు కార్యాలయం లో జిల్లా కలెక్టరు,ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్డిఏ ఆదేశాల మేరకు జీవనోపాదుల కల్పనపై గ్రామ సంఘ ప్రతినిధులకు వివోఏ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎంఈజీపీ,పిఎంఎఫ్ఎంఈ జగనన్న బడుగు వికాసం అదేవిదంగా ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న శ్రీనిధి రికవరీ, ఉన్నతి రికవరీ, ఎస్వీఈపీ రికవరీ సిఐఎఫ్ 100 శాతం వసూళ్లు చేయాలని వీఓఏ లకు తెలియజేయడం జరిగింది. గురువారం నుండి ఈ యొక్క అవగాహన కార్యక్రమం అన్ని గ్రామాలలో గల గ్రామ సంఘములతో ఈ నెల 31 వరకు సమావేశంల ఏర్పాటు చేసి సంఘ సభ్యులకు పై స్కీములపైన అవగాహన కల్పించి లబ్ధిదారులు ఎంపిక చేసి అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని మహిళా సంఘాల సభ్యులందరూ సద్వినియోగం చేసుకొని సబ్సిడీతో కూడిన రుణాలు పొందుటకు తమ అప్లికేషన్లను వివోఏలకు కానీ వెలుగు కార్యాలయంలో గాని సమర్పించవలసిందిగా ఏపీయం డి పిచ్చయ్య తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎల్సీ నాగభూషణం సమైక్య అధ్యక్షురాలు,కార్యదర్శి,సీసీ వివో ఏలు గ్రామ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.




## మరోసారి మాట తప్పిన జగన్

- అక్టోబర్ అయిపోనొచ్చింది జగన్ సార్ అంటు జనం షటైర్లు
- బిజెవైఎం నేత గుంటక

అగ్ని న్యూస్,మార్కాపురం:ప్రకాశం జిల్లా వరప్రధాయిని వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగుతోందని,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోపే ప్రాజెక్టు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారని, అలానే పలుమార్లు నీళ్ళు ఇస్తామని ప్రకటన చేయడం, తీరా ఆ తేదీ వచ్చే టయానికి తేదీ మారిపోవడం జరుగుతుంది తప్ప,పనులు మాత్రం పూర్తి కాకపోవడం మాములైందని బిజెవైఎం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గుంటక వెంకటేశ్వర రెడ్డి విమర్శించారు.జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు వాయిదాలు వేశారని ,తాజాగా నంద్యాల జిల్లా లక్కవరం వద్ద పంప్ హౌస్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ చివరికి వెలుగొండ కు నీరు ఇస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. అక్టోబర్ అయిపోనొచ్చింది కానీ నీళ్ళు ఇచ్చే సంకేతాలు ఏమాత్రం కనిపించడం లేదని ఆయన మండిపడ్డారు.నీళ్ళు ఇచ్చే ముందు సదరు ప్రాజెక్టు కాంట్రాక్టర్ కు సామాన్లు సర్దమని చెప్పాలి. సొరంగం లో ఉన్న యంత్రాలు బయటకు రాకుండా నీరు ఇవ్వడం అయ్యేది కాదు. అందుకే జనం అక్టోబర్ అయిపోనొచ్చింది జగన్ సార్ అంటూ కామెంట్ లు చేస్తున్నారు. మాట తప్పం మడమ తిప్పం అని అధికారంలోకి వచ్చిన మీరు వెలుగొండ ప్రాజెక్టు విషయంలో గాని లేదా పశ్చిమ ప్రకాశంలో గాని ఏం చేశారో మీరు నిరూపించుకొని ఎన్నికలలోకి రావాలి అనిప్రశ్నించారు అలానే నేను విన్నాను నేను ఉన్నాను అని నినాదంతో వచ్చిన మీరు,మీ పార్టీ పశ్చిమ ప్రకాశంలో నీటి కోసం కొట్టుమిట్టాతున్న ప్రజల ఆర్తనాదాలు వినిపించలేదా.ఎం విన్నారు మీరు ఎక్కడ ఉన్నారని జీవి రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## మహిళలకు జీవనోపాదులపై అవగాహన అవసరం



అగ్ని న్యూస్,మార్కాపురం: స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాదుల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని ఏపిఎం రవేష్ బాబు వి వో ఏలను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం హాలులో బుధవారం మండలంలోని డిఆర్డిఏ వైయస్సార్ క్రాంతి పదం వివోఏలతో జీవనోపాదుల ఏర్పాటుపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ రుణాలను తీసుకున్న ప్రతి స్వయం సహాయక సభ్యురాలకు కచ్చితంగా జీవనోపాధిని ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రాసెసింగ్ యూనిట్లు, గేదెలు, మేకలు, గొర్రెలు, వివిధ రకాల యూనిట్ల ఏర్పాటు ద్వారా సభ్యులకు రాయితీలను ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ప్రతి సభ్యురాలు స్వయం ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని కోరారు. స్త్రీ నిధి, ఉన్నతి, లలో రుణాల రికవరీ 100శాతం ఉండేలా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో స్వయం సహాయక సభ్యులకు ప్రభుత్వం అందించే రాయితీ ఉపాధి యూనిట్ల పై అవగాహన సమావేశాలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ

## కరణం వెంకటేష్ ను పరామర్శించిన
### మాజీ మంత్రి బాలినేని



అగ్ని న్యూస్,హైదరాబాద్: ఇటీవల రహదారి ప్రమాదంలో గాయపడి హైదరాబాదు నగరంలోని యశోద వైద్యశాలలో చికిత్స పొందుతున్న చీరాల వైసిపి నియోజకవర్గం ఇన్చార్జి కరణం వెంకటేష్ ను, వ రాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడారు. పరామర్శించిన వారిలో సింగరాయకొండ వైసిపి నాయకులు తాటిపర్తి చంద్రశేఖర్ ఉన్నారు.

## బాల్య వివాహాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి - కలెక్టర్ దినేష్ కుమార్



అగ్ని న్యూస్,ఒంగోలు: బాల్య వివాహ నిషేధిత చట్టం 2006 ను అమలు చేయడం కోసం సంబంధించిన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం అన్ని ప్రభుత్వ శాఖలకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు కు సంభందించి ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. మాధురి జిల్లాలో చేస్తున్న కార్య క్రమాల గురించి వివరించారు.ఇప్పటి వరకు అపిన బాల్యవివాహాల గురించి (బాల్యవివాహం కొరకు ఇబ్బంది పెట్టబడిన పిల్లలు) అడ్డుకోబడిన పిల్లలు వివరాలు తెలిపారు.గ్రామ స్థాయి, మండల స్థాయి కమిటిలు పంచాయతి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు కలిసి పనిచేసేలా కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహాల మీద కరపత్రాలు పోస్టర్స్,అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉండేలా చూడాలని సూచించారు. బాల్యవివాహాలు జరగకుండ ఉండలంటే మత ప్రవక్తలు బాల్యవివాహాల పై కఠినంగా వ్యవహరించాలని అధికారులు తెలియ చేసారు. ఈ సమావేశంలో డీపీఓ, డీఈఓ, దిశా డియస్పి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ పరిధిలో డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయండి



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ పక్కన గల విద్యుత్ శాఖ 132/33కెవి సబ్ స్టేషన్ దగ్గర డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన వర్షాలు కురిసిన సమయంలో వర్షపు నీరంతా సబ్ స్టేషన్ లో నిలిచిపోతుందని విద్యుత్ శాఖ సిబ్బంది నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య కు వివరించారు.వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని బుదవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది మాట్లాడుతూ సబ్ స్టేషన్ పరిధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల వర్షాలు కురిసిన సమయంలో వర్షపు నీరు ఎటు పోవడానికి మార్గం లేక నీరంతా సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ఫార్మర్ వద్ద నిలువ ఉండడం వలన ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం కూడా ఉంది అన్నారు.విద్యుత్ ఆటంకం కూడా ఏర్పడడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, కమిషనర్ వెంటనే స్పందించి సబ్ స్టేషన్ లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని వినతి పత్రం లో తెలిపారు.కమిషనర్ వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అర్జీని పరిశీలించి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ సురేంద్ర బాబు, డి ఈ ఈ రవి కుమార్, ఏ ఈ ఈ నరసయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం యూత్ అధ్యక్షుడు

### నాగార్జున యాదవ్



అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం మండల ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం యూత్ అధ్యక్షుడిగా పిన్నేబోయిన  నాగార్జున యాదవ్ ను ఎన్నుకోవడం జరిగినది. అతని ప్రమాణ స్వీకార మహోత్సవానికి సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాసరావు యాదవ్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు చెవుల రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల గురువ రావు యాదవ్ కురిచేడు అధ్యక్షులు నాగరాజు యాదవ్,పిన్నేబోయిన సత్యనారాయణ యాదవ్, కాకర్ల  ప్రసాదు యాదవ్, మార్కాపురం నియోజకవర్గ యాదవ సోదరులు పాల్గొన్నారు.

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపింగ్



అగ్ని న్యూస్, మార్కాపురం: ఆర్యవైశ్య నాయకులు కె.సి. గుప్తా వర్ధంతి సందర్భముగా స్థానిక వైద్యులు పగడాల లక్ష్మి రెడ్డి సహకారముతో  ఆయన హాస్పిటల్ నందు ప్రజలకు బ్లడ్ గ్రూపింగ్ నిర్వహించారు. తదుపరి పేషెంట్లకు అల్పాహారము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ గుర్రం రామారావు, ట్రెజరర్ లింగం పూర్ణచంద్రరావు, జోన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy